# “నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడి”

**పాట.**
**ప్రార్థన.**
**పరిచయం:**

కొన్ని సంవత్సరాల క్రిందట, “నీవు అక్కడ ఉన్నావు” అనే TV ప్రోగ్రాం వచ్చింది. ప్రతి వారం ఒక చారిత్రిక సంఘటనను నటించి చూపుతారు. అప్పుడు ప్రేక్షకుడు ఆనాటి సందర్భాలకు వెళ్ళి అలాగే ప్రవర్తిస్తాడు. ప్రభువు బల్లచుట్టు ప్రతి ఆదివారం కూడినప్పుడు, ఆలాటిది ఒకటి జరుగుతుంది. C. A. Brown ఈ మాటలతో ఆ దృశ్యాన్ని చూపుతాడు:

> ఇటీవల, విశ్వాసపు రెక్కలు కట్టుకొని శతాబ్దాలలోగుండా “హోలీలాండ్”ను నేను దర్శించడం జరిగింది. వాగ్దాన భూమిని నేను చుట్టివచ్చాను–అది “పాలు తేనెలు” ప్రవహించు దేశం. దాను నుండి బెయెర్షిబావరకు, అబ్రాహాము ఇస్సాకు యాకోబులు జీవించిన దేశాన్ని పరిశీలించాను. క్రీస్తు జన్మించినప్పుడు చెప్పనశక్యమును మహిమాయుక్తములునైనా ఆనందంతో దేవదూతల గానాన్ని నేను విన్నాను, నూతనంగా జన్మించిన రాజును నేను ఆశ్చర్యంగా తిలకించాను.
>
> మేలుచేయుచు అపవాదిచేత పీడింపబడినవారిని విడిపించుతు సంచరించిన క్రీస్తుతో కూడా నేను నడిచాను. జీవాన్ని ప్రసాదించే అద్భుతమైన మాటలను నేను విన్నాను, దయగా ఆయన మృతులను లేపగా నేను చూచాను. గలిలయ తీరప్రాంతాన ఆయన అడుగులలో అడుగులు వేసికొంటూ నడిచాను, ప్రకృతి శక్తులను ఆయన గద్దింపగా అలలు నిమ్మళించడాన్ని నేను వీక్షించాను. ఆయన పేదల యిండ్లలోనికి జొచ్చి, వారికి రానైయుండిన రాజ్యపు రాకను గూర్చిన సువర్తమానాన్ని ప్రకటింపగా విన్నాను.
>
> కొన్ని వెండి నాణెములకు యూదా ప్రభువును అప్పగింపగా రౌద్రము దుఃఖము మిళితమైన రూపులో ఆ దృశ్యాన్ని వీక్షించాను. పిలాతు శాలలలోనికి ప్రభువును వారు నడిపిస్తుండగా నేను వేదనతో చూస్తూ, పాపమెరుగని ఆయనపై అబద్ధసాక్షులు నేరంమోపుతుండగా గమనించుతునే ఉన్నాను. గంభీరమైన ఆయన నుదుటిపై ముండ్ల మకుటం పెట్టి, నిర్దోషమైన ఆయన మోముపై ఉమ్మివేస్తుంటే చూడక తప్పలేదు. రక్త పిపాసముతో మూక ఆయన రుధిరము కొరకై కేకలు పెట్టుతుండగా, సిలువ వేయబడడానికి ఆయన త్వరగా కొనిపోబడ్డాడు. వణుకుతున్న అరచేతులలోగుండ కొయ్యలోనికి మేకులు దింపుతున్న ధ్వని వినబడింది గాని సిలువ కొయ్యపై పండుకొన్న ఆయన నుండి సణుగుడు వచ్చినట్టుగూడా వినలేదు.
>
> తన “అంతరంగంలోగుండా ఖడ్గం” దూసికొని పోగా నిస్సహాయురాలైన మరియ వదనంలోని వేదన వ్యాకులతను చూచాను, మరియు “తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించు”మని పలికిన దేవుని కుమారుని మాటలను నేను

విన్నాను. ఆ దినాన గవిని వెలుపట సంభవాల్లో సూర్యుడు తన ముఖాన్ని దాచుకున్నాడు, చీకటిగా ఉన్న ఆ దినాన ప్రకృతి శక్తులు తిరుగుబాటు చేశాయా? అని అనిపించింది. ప్రాణంలేని రూపంలో, సిలువమీదనుండి క్రిందికి కరుణగల కరములు దింపి, క్రొత్త సమాధిలో ప్రేమతో పెట్టాయి.

మూడవ దినపు ఉదయాన, భీతితో నేను సమాధిలోనికి తేరిచూడగా, "ఆయన యిక్కడలేరు, తాను చెప్పినట్టే లేచియున్నారు, ఇదిగో ఆయన పండుకొనిన స్థలమును వచ్చి చూడు" అంటూ సంతోషకరమైన సమాచారాన్ని విన్నాను. శిష్యులతో పాటు నేను కూడా ఒలీవ కొండ ఎక్కి, క్రీస్తు యేసు తిరిగి తండ్రి యొద్దకు ఆరోహణమవ్వడాన్ని నేను చూచాను. "మీ యొద్ద నుండి పరమునకు కొనిపోబడిన ఈ యేసే ఏ రీతిగా పరలోకమునకు వెళ్లెనో ఆ రీతిగానే ఆయన దిగివచ్చును" అనే సందేశాన్ని దేవదూతలు చెప్పగా విన్నాను.

అవును, నేనక్కడ ఉన్నాను. ఎంతో తేటగా క్రొత్త నిబంధనలో చిత్రింపబడిన అద్భుతమైన ఆ దృశ్యాలను నేను విశ్వసించాను. నేనక్కడ ఉన్నాను – నీవు చూడాలని, పోయిన ప్రభువు దినాన, ప్రభువు తన బల్లయొద్ద నేను కలిసికొన్నాను "నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడి" అని ఆయన ఆజ్ఞాపించినప్పుడు యిలా జరిగింది.[1]

మన క్రైస్తవ అనుభవానికి ప్రభురాత్రి భోజనం అవసరమని నమ్ముతూ, జ్ఞాపకార్థమైన ఈ విందులో మన భక్తి ఆరాధనను కేంద్రీకరించుదాం. బైబిలు బోధించే దానిని మనం పంచుకొంటూ, ప్రభురాత్రి భోజనాన్ని గూర్చి జనులు కొన్నిసార్లు అడిగే ప్రశ్నలకు జవాబిద్దాం.[2]

దాదాపు రెండువేల సంవత్సరాల క్రిందట క్రీస్తు వారు ఈ ప్రభురాత్రి భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మరణానికి కొన్ని గంటలకు ముందు పస్కా భోజనం జరిగే సమయంలో యిది జరిగింది. దీనికి సంబంధించిన బైబిలు సందేశం మత్తయి 26, మార్కు 14, లూకా 22, 1 కొరింథీ. 11లో కన్పిస్తుంది. 1 కొరింథీలోని లేఖన భాగం చదువబడుతుండగా, శ్రద్ధగా ఆలకించు.

**లేఖనభాగపు పఠనం : 1 కొరింథీ. 11:23–29.**

**పాట.**

**హెచ్చరికలు:**

నరులు బహు త్వరగా మరచి పోతారు! ఈ హేతువును బట్టి, మనం జ్ఞాపక చిహ్నాలను నిర్మించుకుంటాం,[3] ఉత్సవాలను జరిగించుకొంటూ మన జ్ఞాపకాలను ప్రేరేపించు కొంటాం. తాజ్ మహాల్ వంటి జ్ఞాపక చిహ్నాం మనదేశంలో ఉంది. తన భార్యకు సమాధిగా రాజు కట్టించిన కట్టడమని మనకు తెలుసు. అనేకమైన జ్ఞాపక చిహ్నాలను గూర్చి బైబిలు తెలుపుతుంది. ఇందులో దేవుని మంచితనాన్ని గూర్చి తెలియజేసే "ధనస్సు" (rainbow) కూడా ఉంది (ఆది. 9:8–17). దేవుడు తనతోకూడా ఉన్నాడని గుర్తు చేయనుద్దేశించిన యాకోబు రాళ్లు ఉన్నాయి (ఆది. 28:10–22). ఐగుప్తు దాస్యం నుండి ఇశ్రాయేలీయులను విడిపించిన దానిని జ్ఞాపకంచేసే పస్కా పండుగ ఉంది (నిర్గమ. 12:14). ప్రియులైన మన మృతులను గుర్తుచేసే సమాధి కట్టడాలు ఉన్నాయి. జనులు త్వరగా విషయాన్ని మరచి పోతారని ఎరిగిన ప్రభువు అన్నిటికంటె శ్రేష్ఠమైన జ్ఞాపకార్థ

చిహ్నముగా ప్రభురాత్రి భోజనాన్ని స్థాపించారు.

అందునిమిత్తము, ఆయన ఏ విధమైన జ్ఞాపకార్థ చిహ్నమునైనా కోరుకొనియుండేవారే. చలువరాతినో మరి ఏ ప్రశస్తమైన లోహాన్నో, విలువకందని నగలనో – అన్నిటిని గూడా ఉపయోగించియుండవచ్చు. ఎందుకంటే, ఆయన సమస్తానికి యోగ్యుడైయున్నాడు. ఏదియెలగున్నా, భూమిమీద బహుసాధారణమైన రెండు పదార్థాలను ఆయన ఎన్నిక చేసికొన్నారు.

(1) ***రొట్టె.*** "వారు భోజనము చేయుచుండగా యేసు ఒక రొట్టె పట్టుకొని, దాని నాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి–మీరు తీసికొని తినుడి; ఇది నా శరీరమని చెప్పెను" (మత్తయి 26:26). రొట్టె అనేది సార్వత్రికంగా బహు సాధారణమైన భోజనమైయుంది. రొట్టెల్లో ఎక్కువ భాగం గోధుమ ప్రాథమిక పదార్థమైయుంటుంది. భూమిమీద యిది సాధారణమైన ధాన్యమైయుంటుంది.

ఏ విధమైన రొట్టెను క్రీస్తు వినియోగించారు? విషయం తెలియని వారు పొంగిన బన్[4] వంటి పులిసిన రొట్టెలను[5] ఉపయోగిస్తారు. ఈ ప్రభురాత్రి భోజనాన్ని పస్కాపండుగ (మత్తయి 26:19) సమయంలో స్థాపించావన్న సంగతి మరచిపోకూడదు (నిర్గమ. 12:15). ఈ పండుగ సమయంలో ఉపయోగింపబడిన పులియని రొట్టె[6] మాత్రమే (నిర్గమ. 12:8). ప్రభురాత్రి భోజనాన్ని స్థాపించడానికి ఉపయోగించింది ఈ రొట్టెయే. ప్రభువు శరీరానికి బదులు ప్రత్యేకించి నిలిచియున్నది పులియని రొట్టె. కొత్తనిబంధనలో తరచుగా, పాపపు ప్రభావాన్ని కనుపరచడానికి పులిసిన దానిని గురుతుగా ఉపయోగించబడింది (1 కొరింథీ. 5:8 చూడు). పాపరహితమైన క్రీస్తు దేహానికి ప్రాతినిధ్యం యివ్వడానికి పులిపిండి లేనిది తగిన గురుతైయుంటుంది (హెబ్రీ. 4:15).[7]

(2) ***ద్రాక్షారసము.***

> మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి – దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము. నా తండ్రి రాజ్యములో మీతోకూడ నేను ఈ ద్రాక్షారసమును క్రొత్తదిగా త్రాగు దినమువరకు, ఇకను దాని త్రాగనని మీతో చెప్పుచున్నాననెను (మత్తయి 26:27–29).

ఆ స్థలము సమయానికి సంబంధించినంతమట్టుకు, "ద్రాక్షారసము" అనేది ద్రాక్షలనుండి తీసిన రసాన్ని సూచిస్తుంది. "మద్యము" అనే (oinos) గ్రీకు పదం ప్రభురాత్రి భోజనపు లేఖన భాగాలలో వినియోగింపబడలేదని, "గ్రేప్ జ్యూస్" గానే వాడబడిందని గూర్తించవచ్చు. ద్రాక్షలు వారి భోజనంలో భాగం. అవి గోధుమలంత సార్వత్రికమైనవి కాకపోయినా, ద్రాక్షలు అనేక ప్రాంతాల్లో దొరుకుతాయి.[8] "ద్రాక్షల రసము" ఈ కమ్యూనియన్ సర్వీసుకు తగినదైయుంటుంది. ఎరుపురంగుగా కన్పించే ద్రాక్షల రసం[9] ప్రభువు రక్తాన్ని సూచించడానికి తగినదైయుంటుంది.

ఈ జ్ఞాపక చిహ్నాన్ని ప్రభువు: పులియని రొట్టె, ద్రాక్షల రసము అనే సామాన్యమైన వస్తువులను ఉపయోగించి స్థాపించారు. విషాదకరంగా కొందరికి యిది బహు అల్పమైనట్టు

తలంపులు పుట్టాయి. గనుక దీన్ని పురాణగాథగా మార్చారు. “మాస్” అనే వింత కార్యక్రమంగా మార్చి, రొట్టె క్రీస్తుయొక్క నిజమైన శరీరంగాను, ద్రాక్షారసము నిజమైన క్రీస్తు రక్తంగాను మారిపోతుందని కట్టు కథ చెప్పనారంభించారు. (ఆ పదార్థాలు కేవలం రొట్టెగాను ద్రాక్షారసంగాను కన్పిస్తాయి రుచిస్తాయి అని వారు అంగీకరిస్తారు; అయినా అవి అక్షరార్థంగా క్రీస్తు శరీరంగాను రక్తంగాను మారిపోతాయని మాత్రం వారు నొక్కిపలుకుతారు). దీనికి రుజువుగా “ఇది నా శరీరము,” “ఇది నా రక్తము” అని ప్రభువన్న మాటలను ఉపయోగిస్తారు (మత్తయి 26:26, 28).

బైబిలును వ్యాఖ్యానించడానికి కామన్‌సెన్స్ కావాలి. క్రీస్తు తన శిష్యుల ఎదుట నిలిచియున్నందున ఆయన శరీరం ఆయనతోనే ఉంది, ఆయన రక్తం ఆయన రక్తనాళాలగుండా ప్రవహిస్తూనే ఉంది. ఇలా అనడంలో ఆయన తరచుగా ఉపయోగించే విశేషణాన్నే ఉపయోగించారు. “నేను ద్రాక్షావల్లిని,” “నేను ద్వారమును” అన్నట్టే (యోహాను 15:5; 10:9).[10] ఆయన అక్షరార్థమైన ద్రాక్షాచెట్టుకారు, ద్రాక్షాచెట్టుకు తనకు, ద్వారమునకు తనకు పోలికలున్నాయని ఆయన భావం.

ఈ అలంకారిక భాష సర్వసాధారణం. నేను నీకు ఒక ఫోటో చూపించి, “ఈమె నా భార్య” అని చెప్పితే ఆ ఫోటోయే నా భార్య అని నీవు అనుకోవు. ఆ ఫోటో నా భార్యను సూచిస్తుందని నీవు అనుకుంటావు. అలాగే రొట్టెయు, ద్రాక్షల రసమును ప్రభువు యొక్క శరీర రక్తాలను సూచిస్తాయి.

అక్షయమైన జ్ఞాపక చిహ్నాన్ని స్థాపించడానికి క్రీస్తు ప్రభువు బహుగా (త్వరగా) నశించిపోయే వస్తువులను వినియోగించారు. కాలఘట్టంలో రాళ్లు కరిగిపోవచ్చు, ప్రశస్తమైన లోహాలు అరిగిపోవచ్చు, నగలు దొంగిలింపబడవచ్చు, కాని గోధుమలు, ద్రాక్షలు ఉంటునే ఉంటాయి. ఈ జ్ఞాపకార్థ చిహ్నాల దర్శనం కొరకు మనం యెరూషలేముకో మరి యింకా ఏ ప్రదేశానికో వెళ్లనవసరం లేదు; యివి అందరికి అందుబాటులో ఉంటాయి. పేదలు సహితం ఈ అవసరవస్తువులను కొనగలరు. ఈ జ్ఞాపకార్థ చిహ్నము పవిత్రమయ్యింది, దైవికమయ్యింది, దైవప్రేరేపితమైన జ్ఞానమైయుంది.

**పాట.**

**ప్రార్థన.**

**హెచ్చరికలు:**

ప్రభురాత్రి భోజనాన్ని గురించి ప్రజలు ప్రశ్నలడుగుతారు. ఉదాహరణకు, “యూకరిస్టా,” “మాస్” “శాక్రమెంటా,” ఏమని దాన్ని పిలవాలి? అని వారు ఆశ్చర్యపోతారు. ఈ జ్ఞాపక చిహ్నాన్ని లేఖనాలు నాలుగు విధాలుగా సూచించాయి: “ప్రభురాత్రి భోజనము” (1 కొరింథీ. 11:20); “రొట్టె విరుచుట” (అపో. 2:42; అపో. 20:7ను చూడు); “పాలు పుచ్చుకొనుట” (1 కొరింథీ. 10:16)[11]; “ప్రభువు బల్ల” (1 కొరింథీ. 10:21). బైబిలు భాషా పరిధిలో మనం నిలువ గలిగినట్టయితే, క్షేమంగా ఉంటాం (1 పేతురు 4:11).

సాధారణంగా ఎప్పుడు అడిగే ఒక ప్రశ్న “మనం ఎప్పుడు పాలుపొందాలి?” అనేది.

"మీరు ఈ రొట్టెను తిని ఈ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు" అని ఈ జ్ఞాపక చిహ్నాని ఏర్పాటు చేస్తూ, ఆయన అన్నారు (1 కొరింథీ. 11:26), ఎప్పుడు ఎంత తరచుగా అనేది యిక్కడ చెప్పబడలేదు. అందును బట్టి, వారు ఎప్పుడు అనుకుంటే అప్పుడు చేయవచ్చునని కొందరు తీర్మానించు కున్నారు. ఒక సంఘం తన సందేశాన్ని యిలా యిచ్చింది: "ఆదివారం – హోలి కమ్యూనియన్ (సమయం); బుధవారం – హోలి కమ్యూనియన్ (సమయం); గురువారం మరియు పరిశుద్ధ దినాలు – హోలి కమ్యునియన్ (సమయం)."

"ఎప్పుడు?" అనే ప్రశ్నకు బైబిలు జవాబు ఆది సంఘపు మాదిరిలో కన్పిస్తుంది: క్రైస్తవులు ప్రభురాత్రి భోజనంలో "వారంలో మొదటి దినాన పాల్గొన్నారు" (అపొ. 20:7), ఆది సంఘము యొక్క బహిరంగా కూడిక అప్పుడు జరిగింది (1 కొరింథీ. 16:1, 2). వారంలో మొదటి దినాన తప్ప మరి ఏ యితర దినాన ఆ కార్యం జరిగించినట్టు ఉదాహరణ లేదు. వారంలో తొలిదినాన (మనం దాన్ని ఆదివారమని పిలుస్తాం) క్రైస్తవులకు ప్రత్యేకమైన జ్ఞాపకాలుంటాయి: క్రీస్తు ఆదివారాన లేచి, తన అపొస్తలులకు కన్పించారు (మత్తయి 28:1–6; యోహాను 20:26). సంఘం వారంలో తొలిదినాన స్థాపింపబడింది (అపొ. 2:1–4; లేవీ. 23:15, 16).

వారంలో ప్రతి మొదటి దినాన ఆది సంఘము ప్రభురాత్రి భోజనంలో పాలు పొందినట్టు బైబిలు సందేశం సూచిస్తుంది: "వారు వారంలో మొదటి దినాన" కూడారు (1 కొరింథీ. 16:2).[12] వారు అలా చేసినప్పుడు, వారు "రొట్టె విరిచారు" (అపొ. 20:7), ప్రభువు ప్రతి ఆరాధనా దినం రాత్రి భోజనం మీద కేంద్రీకరించియున్నందున, దాని ఆచరణ వారం వారం జరుగునదైయుండాలి. తొలి శతాబ్దాలకు చెందిన సంఘారంభ కాలంలోని దైవప్రేరేపితం కాని రచనలవలన ఈ తీర్మానం స్థిరపరచబడింది.[13] "క్రైస్తవ ఆరాధన, పాటలు, ప్రార్థనలు, లేఖనాలు చదవడం, ప్రజలకు సందేశం యివ్వడం, ప్రభు రాత్రి భోజనం జరిగించడంతో ముగించబడుతుంది" అని చరిత్రకారుడైన John Laurence Mosheim రాశాడు.[14]

ఈ జ్ఞాపకార్థం ఎవరికి ఉద్దేశింపబడింది? అనే మరో ప్రశ్నను చూద్దాం. ద్రాక్షారసము ఆయన రక్తాన్ని సూచిస్తుందని తెలుపుతూ; "పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము" అని తెలిపారు (మత్తయి 26:28). అందువలన, రక్తముతో కొనబడిన అనుభవము కలిగినవారికి దీని ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంటుంది (అపొ. 2:38; 20:28; ప్రకటన 1:5, 6). పైగా, ప్రభురాత్రి భోజనం ఆయన రాజ్యానికి సంబంధించిన సంస్థాపనయైయుంది (మత్తయి 26:29). రాజ్యమే సంఘమైయున్నందున (మత్తయి 16:18, 19), ఈ జ్ఞాపక చిహ్నం ప్రభువు సంఘ సభ్యులకు ఉద్దేశింపబడింది. అందును బట్టి, కొన్ని ప్రాంతాలలో, ఈ కమ్యూనియన్ సర్వీసుకు కేవలం క్రైస్తవులు మాత్రేమే ఆహ్వానించబడుతుంటారు. "ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించు కొనవలెను" అనే 1 కొరింథీ. 11:28 ఈ పరిస్థితికి వర్తింపజేయవచ్చునని అనేక ప్రాంతాల్లోని స్థానిక సంఘాలు నమ్ముతాయి.[15] కనుక ప్రతి ఒక్కరికి తాము ప్రభురాత్రి భోజనంలో పాలు పంచుకోవాలో వద్దో నిర్ణయించుకునే అవకాశం కలుగుతుంది.

**పాట.**

**హెచ్చరికలు:**

ఇప్పుడు అన్నిటికంటె ముఖ్యమైన ప్రశ్నకు వచ్చియున్నాం: "ప్రభురాత్రి భోజనము యొక్క ఉద్దేశమేమి?" దాని "సరళత్వంతో" కొందరు సంతృప్తి చెందలేదు (2 కొరింథీ. 11:3). దేవుని ఏర్పాటుతో తృప్తిపడనివారు ఈ సందర్భానికి వింతైన దీవెనలను తగిలించారు. ఇందులో పాలుపుచ్చుకునేది పాపాలు క్షమాపణ పొందడానికని కొందరు బోధిస్తారు.

ముందుగా ప్రస్తావించినట్టే, క్రొత్తనిబంధన ప్రకారం, ప్రభురాత్రి భోజనము జ్ఞాపకార్థపు పరిచర్యయైయుంది. మనలో ఎక్కువ మందికి జ్ఞాపకం చేసికొనే అనేక ప్రత్యేక సంఘటనలుంటాయి. వారు ఆయా సంఘటనలను జ్ఞాపకం చేసికొనడానికి కూడుతారు. అదేవిధంగా, ఆయనను ఆయన బలిని జ్ఞాపకం చేసికొనడానికి మనం కూడుకుంటాం. మనం ఈ భోజనంలో పాలుపొందేటప్పుడు, మనం అయిదు విషయాలను చూడవలసి యుంటుంది:

- మనం సిలువవైపు చూచి ఆయన మనకొరకు ఏమి చేశారో దాన్ని జ్ఞాపకం చేసికోవాలి.
- నేడు పరలోకమందున్న యేసువైపు చూడాలి. ప్రభురాత్రి భోజనంలో పాలుపొందడంవలన, ఆయన మృతులలో నుండి లేచి తండ్రియొద్దకు ఆరోహణమైనట్టు స్థిరపరుస్తాం. మనకొరకు విజ్ఞాపన చేస్తూ, క్రీస్తు తండ్రి కుడిపార్శ్వమున ఆశీనులైయున్నట్టు ప్రభురాత్రి భోజనం మనకు ధ్రువపరుస్తుంది (రోమా. 8:34).
- మనం క్రీస్తు రెండవ రాకడకొరకు ఎదురుచూడాలి. "ప్రభువు వచ్చువరకు" ఆయన మరణాన్ని ప్రచురిస్తామని పౌలు రాశాడు (1 కొరింథీ. 11:26). ఒక విధంగా, ప్రభురాత్రి భోజనాచారము ఆయన తిరిగి వస్తారనేదానికి వాగ్దానంగా ఉంది. పరలోకంలో ఆయనతో "సహవాస భాగ్యంలో" పాలుపొందుతామనే దానికి ముందు రుచిగా యిది ఉంటుంది (ప్రకటన 19:7, 9).
- మనం సాటి క్రైస్తవులవైపు చూస్తాం. క్రీస్తువారితో మనం పాలుపొందడం మాత్రమే గాక, "మనము దీవించు పాత్రలోనిది త్రాగుట," "రొట్టెను తినుట" యందు ఒకరితో నొకరం సహవాసం గలవారమై యుంటాం (1 కొరింథీ. 10:16). "రొట్టె యొక్కటే గనుక అనేకులమైన మనము ఒక్క శరీరమై యున్నాము" (1 కొరింథీ. 10:17).
- మనం లోపలికి చూచుకోవాలి: అంటే ప్రతివాడు తన్నుతాను పరీక్షించుకోవాలి. "కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించు కొనవలెను: ఆలాగు చేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను" (2 కొరింథీ. 11:28).

అద్భుతమైన ఈ జ్ఞాపకార్థ చిహ్నానికి మనం ఎలా సిద్ధపడాలి? సాధారణమైన సిద్ధపాటు, ప్రత్యేకమైన సిద్ధపాటు కూడ అవసరమైయుంది. సర్వశక్తుడగు దేవుని ఆరాధించే ప్రతి విషయంలో ఎలా సిద్ధపడాలో, ప్రభురాత్రి భోజనం కొరకును ఆలాగే సిద్ధపడాలి. పౌలు కొరింథీయులతో యిలా అన్నాడు: “మీరు ప్రభువు పాత్రలోనిది దయ్యముల పాత్రలోనిది కూడ త్రాగనేరరు; ప్రభువు బల్లమీద ఉన్నదానిలోను దయ్యముల బల్లమీద ఉన్నదానిలోను కూడ పాలుపొందనేరరు” (1 కొరింథీ. 10:21).[16] శనివారం రోజు విగ్రహార్పితాలలో పాలుపొంది, ఆదివారం ప్రభురాత్రి భోజనంలో పాలుపొందలేరు. ఆలాగే, క్రీస్తు వారి సూత్రాలకు తగిన జీవితాన్ని జీవించడానికి తగినట్టుగా మనం జీవించ ప్రయత్నించాలి.

పాల్గొనడానికి ప్రత్యేకమైన సిద్ధపాటు కూడ మనం కలిగియుండాలి. మన హృదయాలను సిద్ధపరచుకునే విషయాన్ని గూర్చి నేను మాట్లాడుతున్నాను. సరియైన మానసిక స్థితిని కూడ మనం కలిగియుండాలి. 1 కొరింథీ. 11లో పౌలు ఏమి రాశాడో గుర్తుంచుకోవాలి:

> కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువుయొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్నుతాను పరీక్షించుకొనవలెను, ఆలాగు చేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధికలుగుటకే తిని త్రాగుచున్నాడు (27–29 వచనాలు).

“ఎవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో వాడు ప్రభువు యొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును.” నా చిన్నతనంలో “యోగ్యత” అవసరమని చెప్పడానికి ఈ భాగం ఉపయోగించబడింది. యోగ్యత అనేది మన శీలానికి సంబంధించిందికాదు, మనం అందులో ఎలా పాలుపొందుతున్నామనేదానికి సంబంధించింది. “అయోగ్యముగా” అని తెలుగులో ఉన్నట్టు NASBలో ఉంది. ప్రభువు భోజనంలో పాలుపొందడానికి మనలో ఎవనికిని యోగ్యతచాలదు. అయితే ప్రభురాత్రి భోజనం దేనిని సూచిస్తుందో దానియందు మన ధ్యానం నిలపడం వలన అందులో తగినట్టు పాల్గొనగలం.

ప్రభువు రాత్రి భోజన సమయంలో క్రీస్తు బలిని ఎలాగు తలపోయాలో అనే విషయం తమ అనుభవాన్ని బట్టి ఆధారపడియుండవచ్చు. అయిదు విధాలుగా చూడాలనే సంగతిని ముందుగానే ఆలోచన చేశాం. ఇక్కడ యింకా కొన్ని ఐడియాలున్నాయి. క్రీస్తు సిలువను మనస్సులోనికి తెచ్చుకొని మానసికంగా వారు స్పందిస్తారు. అందరికి ఒకే అనుభవం ఉంటుందని చెప్పవల్లపడదు. ఈ ఆరాధనా కార్యక్రమంలో ఎవరి మనస్సులు దేనిమీద కేంద్రీకరింపబడియున్నా, ప్రభువు యాగముపై మన మనస్సులు నిలువవలసి యుంటుంది – వారికిని వారు ప్రేమించువారికిని సిలువ ఏమైయున్నదో.[17] కొందరు క్రీస్తు మరణం, సమాధి, పునరుత్థానములకు సంబంధించిన వాక్య భాగాలను చదువుతారు. మరి కొందరు ప్రభువు తమకు ఏమి చేసారు వాటిని వివరించే కీర్తనలను చదువుతారు.

ఏ యిద్దరు ఒకేలాగ ఉండరు; ప్రతి ఒక్కరు కొంత భిన్నమైన మార్గాన్ని అవలంభిస్తారు.[18] ఏది యేమైన ప్రభురాత్రి భోజన సమయంలో ఉపయోగించే ఏ పద్ధతైన మన మనస్సులు ప్రభువు చేసిన త్యాగముపై కేంద్రీకరించాలి.

**ప్రభురాత్రి భోజనము.**

**కానుకలు: కానుకలను గూర్చి క్లుప్త ప్రకటన.**

**ముగింపు మాటలు లేక తుదిపలుకులు, ఆహ్వానం:**

ప్రతి ప్రభువు దినాన ప్రభురాత్రి భోజనములో పాల్గొనడం అవసరం. ఈ భోజనంలో పాల్గొనడంలో మనం తప్పిపోయినట్టయితే, ...

- క్రీస్తు ప్రభువు అధికారాన్ని మనం ధిక్కరించినవారమౌతాం. “మీరు నన్ను ప్రేమించినయెడల, నా ఆజ్ఞలను గైకొందురు” అని ఆయన తెలిపారు (యోహాను 14:15; యోహాను 15:14 కూడ చూడు).
- ప్రభువును జ్ఞాపకం చేసికొనే అవకాశాన్ని మనం కోల్పోతాం. “నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడి” అని ఆయన ఆజ్ఞాపించారు (1 కొరింథీ. 11:24).
- ఆయన మరణాన్ని ప్రచురించే అవకాశాన్ని నిర్లక్ష్యం చేసినవారమైయుంటాం. “ఈ రొట్టెను తిని ఈ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ... ఆయన మరణమును ప్రచురింతురు” అని పరిశుద్ధాత్మ అన్నాడు (1 కొరింథీ. 11:26).
- క్రీస్తు రక్తమును అల్పమైనట్టు ఎంచినవారమైయుంటాం. “పరిశుద్ధపరచ బడుటకు సాధనమైన నిబంధన రక్తము అపవిత్రమైనదిగా ఎంచినట్టౌతుంది” (హెబ్రీ. 10:29).
- మనం యితరులకు, ప్రత్యేకించి క్రొత్తగా చేరినవారికి తప్పుడు మాదిరులుగా కన్పిస్తాం. ఒక విశ్వాసికి అభ్యంతరం కలిగించేదానికంటే, మెడకు తిరుగటిరాయి కట్టబడి నడి సముద్రములో పడవేయబడుట మేలని ప్రభువు తెలిపారు (మత్తయి 18:6).
- మన భక్తి స్థిరమైనది గాక, అనుకూలమైనదన్నట్టు మనం యితరులకు కనుపరచుతాం. మన ప్రాధాన్యతలు తప్పుడువి అని మనం ప్రదర్శిస్తాం. మొదటి సంగతులు మొదటిగాపెట్ట నేర్చుకోలేదన్నట్టు కనబడతాం (మత్తయి 6:33).

పరిశుద్ధులతో కూడి ఆరాధింపకపోగా, ప్రభురాత్రి భోజనంలో పాలుపొందనప్పుడు, మనం దేవుని పట్లను మన సహోదరుల పట్లను నేరం చేసినవారమౌతాం, దాన్ని మనం సరిచేసికోవలసియుంటుంది (హెబ్రీ. 10:25, 26; యాకోబు 5:16).

నీవు క్రైస్తవుడవైయుంటే, “ప్రభురాత్రి భోజనంలో పాల్గొనుటలో నేను క్రమాన్ని తప్పియున్నానా?” అని నిన్ను నీవే ప్రశ్నించుకో. అలా తప్పుచేసినట్టయితే, దాన్ని ఒప్పుకో,

పరిశుద్ధులు నీకొరకు ప్రార్థన చేయాలని కోరు, దేవుని క్షమాపణ వేడుకో (అపో. 8:22; 1 యోహాను 1:9). నీవు క్రైస్తవుడవు కాకుంటే, క్రీస్తు నీకు యిచ్చే సమస్తం నీకు కావాలి–ఆయన యందు విశ్వాసముంచి మారుమనస్సు పొంది (గలతీ. 3:26, 27; మార్కు 16:15, 16; అపో. 2:38) బాప్తిస్మం పొందునట్లు చూడు. ప్రభువుకు నీవు లోబడగోరితే యిదే సమయం.

**ఆహ్వానపు పాట.**
**ముగింపు పాట.**
**ముగింపు ప్రార్థన.**

## నోట్సు

ఆరాధన క్రమానికి సంబంధించిన కార్యాలలో పాటలు, ప్రార్థనలు, లేఖనాల పఠనం, ఉపదేశం, ప్రభురాత్రి భోజనం, కానుకలు మీకు అనుకూలమైన క్రమంలో జరిగించుకోవచ్చు, ప్రభురాత్రి భోజనానికి ముందు ఏవైనా కామెంట్స్ చేయగోరినవారు ప్రసంగంగా కాక, క్లుప్తమైన పలుకులతో హెచ్చరించవచ్చు.

---

సూచనలు

[1]"I Was There," weekly bulletin, 10th and Francis church of Christ, Oklahoma City, c. 1956-60. [2]George W. DeHoff, *Gospel Sermons* (Murfreesboro, Tenn.: DeHoff Publications, 1953), 168-82. [3]జ్ఞాపకార్థ చిహ్నాలు ఉన్నాయి. నీవు నివసించువారికి ఉపయోగించు. [4]పులిపిండి ఉండేవి ఉంటాయి. ఏది ప్రాంతపు ప్రజలకు పరిచయమో దానిని తెలుపు. [5]పొడవుగా ఉన్న రొట్టెలను సూచిస్తుంది. [6]పులిపిండి రొట్టెను పొంగచేయును. [7]పులియని రొట్టెను వివరించు. [8]పచ్చి ద్రాక్షలు దొరకని స్థలాల్లో ఎండు ద్రాక్షలను ఉపయోగించి రసంతీసికోవచ్చు. [9]ఎర్రని రంగు వచ్చే ద్రాక్షాలనే వాడనవసరం లేదు. సాధారణంగా కిసాన్ గ్రేప్ జూస్ వాడవచ్చు. [10]ఈ అలంకారానికి క్రొత్త నిబంధనలో అనేక ఉదాహరణలున్నాయి (లూకా 8:11; 1 కొరింథీ. 10:4).

[11]"Communion" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి "సమిష్టిగా ఉంచుకొను" అని అర్థం వస్తుంది. గనుక NASB "పంచుకొను" అని 1 కొరింథీ. 10:16లో తర్జుమా చేసింది. [12]నిర్గమ. 20:8 "సబ్బాతు దినాన్ని జ్ఞాపకముంచుకో" అని ఉంటే ప్రతి సబ్బాతు దినం అని అర్థం వచ్చినట్టే "వారంలో మొదటి దినము" (KJV) అంటే ప్రతి వారంలో మొదటి దినమనే అర్థం. [13]ఆ రచయితలలో Justin Martyr (*Apology* 1.67). [14]John Laurence Mosheim, *An Ecclesiastical History, Ancient and Modern*, trans. Archibald Maclaine, vol.1 (New York: Harper & Brothers, 1871), 303. [15]సందర్భంలో "ఎవరు" అనే దానికంటే, "ఎలాగు" అనేది సూచింపబడింది. [16]"దయ్యముల పాత్ర", "దయ్యముల బల్ల" అనేవి విగ్రహార్పితాలను గూర్చి మాట్లాడబడింది. [17]ప్రభువు రాత్రి భోజనం నాకు ముఖ్యమైన వాటిని బోధిస్తుంది. [18]పాటలు పాడడం, లేఖనాలు చదవడం ప్రభువును జ్ఞాపకం చేసుకొనేటప్పుడు యితరులకు ఆటంకం కలిగించవచ్చు. ప్రభురాత్రి భోజనంలో పాల్గొనుట వ్యక్తిగత విషయం. గనుక, దానిని మరొకరు బోధింపనక్కరలేదు. నిశ్శబ్దమైన కమ్యూనియన్ బాగా నిర్వహింపబడుతుంది. ఎందుకంటే ఎవరికి వారు మౌనంగా ప్రభువును సేవించుకోవచ్చు.